www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 342 | శనివారం, 9 మే, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 342 | SATURDAY, MAY 9, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## కొడంగల్‌పైనే కాదు.. రాష్ట్రంపై శ్రద్ధ పెట్టాలి

- బిఆర్ఎస్ ప్రాజెక్టులతో డబ్బులు వృధా చేసింది
- ఎక్కడా కాల్వలు నిర్మించి నీళ్లు పారించలేదు
- టిఆరఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

2లో..



## రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

- నరగంలో వరుస హత్యలు ఆందోళనకరం
- ప్రతిపక్షాలను వేధించడం కోసమే పోలీస్ వ్యవస్థ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- సిరిసిల్ల జిల్లాలో కెటిఆర్ విస్తృత పర్యటన
- ముల్యాల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే8:

రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. శాంతిభద్రతల క్షీణ తపై బీఆరఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆరఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ విడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతి భద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్సీఆర్బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు. హోం శాఖను కూడా తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంలోనూ, శాంతిభద్రతలను కాపాడటంలోనూ మిగతా 2లో..

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత

- పాత ఆటోలను రెట్రో ఫిట్టింగ్‌తో ఎలక్ట్రిక్‌గా మారుస్తాం
- సర్ కుట్రలను మనమంతా కలసికట్టుగా ఎదుర్కోవాలి
- హజ్ యాత్రికుల బస్సులకు సిఎం రేవంత్ పచ్చజెండా



హైదరాబాద్ (వార్త వేదిక సూర్య)/మే8:

తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలో హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. మైనారిటీల వాటాను వారికి అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయబోదని హామీ ఇచ్చారు. గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన సమయంలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందిన ఘటనను సీఎం గుర్తు చేసుకున్నారు. ఆ విపత్కర సమయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వైట్ కాలర్ ఉద్యోగాల కంటే బ్లూ కాలర్ జాబ్స్‌కు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. అమెరికా మిగతా 2లో..

## దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

- కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం
- కొండంగల్‌లో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపనలు

2



## బెంగాల్ రాజకీయాల్లో నూతన శకం

- రాష్ట్ర బీజేపీ సిఎంగా సువేందు అధికారి
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు

2లో..

## తలసేమియా అంటువ్యాధి కాదు

- జన్యుపరమైన లోపంతో వచ్చే వ్యాధి
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే8:

తలసేమియా అంటువ్యాధి కాదని.. ఇది తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమించే జన్యుపరమైన వ్యాధి అని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. సవిప బంధువుల మధ్య వివాహాలు జరిగే సందర్భాల్లో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుందన్నారు. యువత వివాహానికి ముందు తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. కొత్తగా వివాహమైన దంపతులకు కూడా జన్యుపరమైన, ఇతర వ్యాధులపై అవగాహన అవసరమని వెల్లడించారు. తలసేమియా, ఇతర జన్యుపరమైన వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే సికిల్‌సెల్ వ్యాధిపై దాదాపు 11లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు ప్రభుత్వ హాస్పిటళ్లలో ఉచితంగా చికిత్స, అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. తలసేమియా బాధితులకు క్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరం అవుతుందన్నారు. ఐరన్ చెలేషన్ థెరపీ వంటి చికిత్సలు కూడా అవసరం అవుతాయన్నారు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అవసరం అవుతుందని చెప్పారు. ఈ చికిత్సల ఖర్చు కుటుంబాలపై భారీ భారం అవుతుందన్నారు. అందుకే తలసేమియా, ఇతర రక్త సంబంధిత మిగతా 2లో..

## ప్రాణహితపై ప్రధానికి వివరించండి

- వికసిత భారత్‌లో ప్రాజెక్టును పరిశీలించండి
- బిజెపి ప్రజాప్రతినిధులు మోడీకి వివరించాలి
- ప్రాజెక్టుకు కేంద్రం సంపూర్ణ సహకారం ఇవ్వాలి
- తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టును పరిశీలించిన మంత్రులు జూపల్లి, వివేక్

కొమురం భీం, (వార్త వేదిక సూర్య) మే8:



ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు పరిశీలించారు. నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. నాటు పడవలపై నదీ ప్రవాహాన్ని మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, వికసిత్ భారత్ అని చెప్పుకునే కేంద్రం ఈ ప్రాజెక్టు విషయంలో పెద్ద మనసు చాటుకోవాలని కోరారు. బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఒక్క యూనిట్ కరెంటు కూడా ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి నీటిని తరలించే ఈ బృహత్తర కార్యాన్ని పూర్తి చేస్తామని, ఈ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు మానుకుని సహకరించాలని మంత్రి జూపల్లి మిగతా 2లో..



## తెలంగాణకు కేంద్ర సహకారంపై చర్చకు సిద్ధం

- కాంగ్రెస్, బిఆరఎస్‌లు విమర్శలు మానితే మంచిది: కిషన్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే8:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆరఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో..

## మూసీ తొలిదశ పనులకు రూ.7,055 కోట్లు

- తొలిదశలో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్
- తొలి 5 కిలోవిటర్ల పనులను ప్రారంభించాలని ఆదేశం
- ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా నిధులు
- కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో నిర్ణయం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే8:



మసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోవిటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. ప్రజా భవన్‌లో మసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి మిగతా 2లో..

## కేంద్రం నిధులతోనే తెలంగాణ బండి నడుస్తోంది

- మోడీ సభను ప్రజలు విజయవంతం చేయాలి
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే8:



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి మోదీ ప్రభుత్వం రూ. వేల కోట్ల నిధులు ఇస్తుందని కేంద్రం హోం శాఖ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆ నిధులతోనే తెలంగాణ అంతో ఇంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కేంద్రం నిధులు ఇవ్వకుంటే తెలంగాణ అభివృద్ధి చెందే అవకాశమే లేదన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ రాజధాని నుంచి తాము నిధులు తెస్తుంటే.. కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ సొమ్మును ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు పంపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని నడుపుకోవడానికి తెలంగాణ సొమ్మును వినియోగిస్తున్నారని ఆరోపించారు. మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 342 వార్త వేదిక సూర్య శనివారం, 9 మే, 2026

## ప్రాణహితపై ప్రధానికి వివరించండి

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మడు జిల్లాలకు సాగు నీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. 150 విటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చ లు జరుపుతామని అన్నారు. ముంపుకు గుర య్యే ప్రాంతాలకు నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఎల్లుండి (మే 10) తెలంగాణకు వస్తున్న ప్రధాని మోదీ పెద్దమనసుతో ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతు లు ఇవ్వాలని కోరారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ, 2008లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. డా. బీఆర్. అంబేద్కర్ ప్రాణహిత'చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. రూ. 38,500 కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. 106 కిలోవిటర్ల కాలువ పనులకు గానూ ఇప్పటికే 71.5 కిలోవిటర్ల మేర భూసేకరణ పూర్తయ్యి, 46 కిలోవిటర్ల మేర పనులు కూడా జరిగాయి. అయితే గత బీఆరఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టి, కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఆర్థిక భారం మోపిందని మండిపడ్డారు. గ్రావిటీ ద్వారా వెళ్లాల్సిన నీటిని పంపుల ద్వా రా ఎత్తిపోయడం వల్ల అంచనా వ్యయం గణనీయంగా పెరి గిందని మంత్రి వివరించారు. దీనివల్ల రాష్ట్రంపై భారీగా ఆర్థిక భారం పడటమే కాకుండా, కరెంట్ బిల్లులు కూడా భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నది తలాపునే ఉన్న సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాల రైతులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడంతో ప్రస్తుతం ఆ నీటిని వినియోగించుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పూర్తి చేయడానికి కృత నిశ్చయంతో ఉందని జూపల్లి తెలిపారు.

## తలసేమియా అంటు వ్యాధికాదు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాధులతో బాధపడుతున్న వారికి అన్ని దశల్లో అండగా ఉండడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో రెగ్యులర్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్స్, అవసరమైన మందులు, అధునాతన చికిత్స సౌకర్యాలను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## కేంద్రం నిధులతోనే తెలంగాణ బండి నడుస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసం మోదీ హైదరాబాద్ వస్తున్నారని వివరించారు. తమ నినాదం జై శ్రీరాం... జై తెలంగాణ తోపాటు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే అని స్పష్టం చేశారు. జై శ్రీరాం.. జై తెలంగాణ నినాదాలతో పరేడ్ బహిరంగ సభ దద్దరిల్లుతుందని చెప్పారు. బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాదిరిగా తనకు దోచుకోవడం తెలియదన్నారు. రైతులకు బేడీలు వేసి అరిగోస పెట్టడం తనకు తెలియదని చెప్పారు. డ్రగ్స్ తీసుకోవడం కూడా తమకు తెలియదని పేర్కొన్నారు. కాళేశ్వరం, ఈ పార్ములా, విద్యుత్ కొనుగోళ్ల అవినీతి వంటివి తమకు తెలియదని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యంగ్యంగా అన్నారు. ఫాంహౌస్ డ్రగ్స్ కేసులు కూడా తమకు తెలియదని చెప్పారు. మంది కొంపలు ముంచడం అసలే తెలియదంటూ కేటీఆర్‌కు చురకలు అంటించారు. నోరు అదుపులోకి పెట్టుకోవాలంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. నీ అహంకారం వల్లే కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని చెప్పారు. నీ కార్యకర్తలే కేటీఆర్‌ను చూసి ఆ పార్టీ కార్యకర్తలే అసహ్యించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆరఎస్ ఏం చేసినా అధికారంలోకి రావడం కల్ల అని కుండ బద్దలు కొట్టారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీయే అని ఆయన జోస్యం చెప్పారు. మోదీ సభ తరువాత రాష్ట్రంలో జరగబోయేది చూడండంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరఎస్ పార్టీలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. మే10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## తెలంగాణకు కేంద్ర సహకారంపై చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో మరింత బలోపేతం అవుతామని కేంద్ర మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు. ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. రూ. 9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కంటే ముందే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు అయిందని చెప్పారు. తమిళనాడులో రాజ్యాంగ బద్ధంగా ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు చేయవచ్చునన్నారు. గవర్నర్ చర్యలను బిజెపికి అంటగట్టి విమర్శించడం మానుకోవాలన్నారు.

## ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు: బిజెపి చీఫ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే8:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగా ణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారప రాజు రామచందర్‌రావు తెలిపారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శుక్రవారం రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు.





# మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

కంటే జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ అవకాశాలను మన యువత అందుకోవాలనే ఉద్దేశంతోనే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసి నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వేలాది మంది మైనారిటీ సోదరులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న పాత ఆటోలన్నింటికీ ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేసి, వాటిని ఎలక్ట్రిక్ ఆటోలుగా మారుస్తామని హావి ఇచ్చారు. దీనివల్ల ఇంధన ఖర్చులు తగ్గి, ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'మాకు హిందూ, ముస్లిం అనే భేదాలు లేవు. అందరూ భాsT'భాsTగా ఉండాలన్నదే మా ఆకాంక్ష. అయితే, 'సర్ ' పేరుతో కొందరు తెలంగాణలో ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లు మన దగ్గర జరగనివ్వకూడదు. ఈ కుట్రలను ప్రజలందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలి. సంక్షేమం, అభివృద్ధిలో మైనారిటీల వాటాను పక్కాగా అమలు చేస్తూ.. తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతా' అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సవిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని అధికారులను ఆదేశించారు. గంగా'జమునా తెహజీబ్ ప్రతిబింబించేలా రాష్ట్ర సంస్కృతిని చాటిచెప్పాలని సీఎం స్పష్టం చేశారు. మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ కాలేజీల్లో స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మైనారిటీ పాఠశాలల్లో సైతం ఎఐ ఆధారిత బోధనను ప్రవేశపెట్టాలని, తద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. గ్రూప్స్ పరీక్షల్లో విజయం సాధించిన మైనారిటీ అభ్యర్థులకు మైనారిటీ సంక్షేమ శాఖలోనే కీలక బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. అలాగే, చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, షబ్బీర్ అలీ,ఎంపిలు అసలదుద్దీన్ ఓవైసీ, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

కొడంగల్, (వార్త వేదిక సూర్య)-మే8:

దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్'నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానది జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.కృష్ణ' వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ వేధింపులు ఆపి, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల్లో భరోసా కల్పించేలా వ్యవహ రించాలని ఆయన డిమాండ్ చేశారు.



### సిరిసిల్ల జిల్లాలో కెటిఆర్ విస్తృత పర్యటన

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం సిరిసిల్లా జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేటలో ముత్యాల పోచమ్మ ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని నారాయణపూర్, రాగట్ల పల్లె లో పెద్దమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. దుమాలలోని శ్రీదేవి, భూ దేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థిర ప్రతిష్ట మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ త్వరగా వానలు కురవాలి. పంటలు బాగా పండాలి. పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు బాగుండాలి. గ్రామాలు బాగుంటేనే దేశం రాష్ట్రం బాగుంటుందని అన్నారు వీర్నపల్లి మండలం భావిసింగ్ భూక్యా తండాకు చేరుకున్న మాజీ మంత్రి కేటీఆర్ జగదాంబ మాత సేవ లాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు.

# బెంగాల్ రాజకీయాల్లో నూతన శకం

**కోల్‌కతా, మే8:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్ కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉద యం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరి త్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. పాలన లో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్య మంత్రులను నియమించాలని బీజేపీ హైక మాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్ని మిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సవికరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబి నెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమాచారం. తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధి కారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీ పూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధిం చింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేది నీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చది వారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యపీఏ హయాంలో కేంద్ర గ్రావిణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006'09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాsT (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాsT మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మదేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీ య జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్య మానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సవికరించి సెజ్‌ను ఏర్పాటు చేయా లని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రా మ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపుర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009 లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 20 16లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సా ధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేప ట్టారు. తృణమల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకు ల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమల్‌లో సువేందు ప్రభావం మ రింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నం బర్'2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి.

# కొడంగల్‌పైనే కాదు.. రాష్ట్రంపై శ్రద్ద పెట్టాలి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే8:

రిజర్వాయర్ల పేరుతో గత బీఆరఎస్ ప్రభుత్వం భారీగా ఖర్చు చేసినా రైతులకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వలేకపోయారని టిఆరఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. రిజర్వాయర్లు నిర్మించడం మాత్రమే సరిపోదని, నీళ్లు పొలాల వరకు చేరాలంటే కాలువలు కూడా నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రైతులకు ఆశించిన ప్రయోజనం కలగలేదని విమర్శించారు. టీఆరఎస్ నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆ ప్రాంతానికి తగిన న్యాయం జరగలేదని ఆరోపించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు 12 సీట్లు ఇచ్చినా అభివృద్ధి పనులు కనిపించలేదని అన్నారు. పాలమరు'రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ప్రకటించాలని ప్రధాని మోదీని డిమాండ్ చేశారు. అలాగే జనగణనలో కులగణన నిర్వహించాలని, రాష్ట్రం పంపిన బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరారు. కృష్ణా నది తెలంగాణలో ప్రవహిస్తున్నప్పటికీ ఆ నీళ్లు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ అభివృద్ధిపైనే కాకుండా రాష్ట్రం మొత్తం అభివృద్ధి బాధ్యత తీసుకోవాలని అన్నారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకే తెలంగాణ రక్షణ సేన ఏర్పడిందని పేర్కొన్న కవిత.. త్వరలో మరో నీటి ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆ ఉద్యమానికి లక్ష్మిదేవిపల్లి వేదిక కావడం గర్వంగా ఉందని చెప్పారు. ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# మూసీ తొలిదశ పనులకు రూ.7,055 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. మసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోవిటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మసీ రెండు వైపులా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.వి. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు వివరాలను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక పర్యవేక్షణకు సహకారం తీసుకోనున్నారు. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.వి మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు.

# కృష్ణానగర్ వరదకు పరిష్కారం చూపుతాం

- ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలిసి పర్యటన
- ముంపు ప్రాంతాలను గుర్తించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే8:

రాజధానిలో వర్షాకాలం వచ్చిందంటే రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అసలే ట్రాఫిక్, ఉప్పొంగే డ్రైనేజీలు.. తెరుచుకుని ఉండే మ్యాన్ హోల్స్ వెరసి వాహనదారులకు నరకప్రాయంగా ఉంటుంది. ఇక కృష్ణానగర్ నగర్ గురించి ఎంత చెప్పినా తక్కువే... చిన్నపాటి వర్షానికే రోడ్ల విద డ్రైనేజీ ఉప్పొంగి ప్రవహిస్తూ వరదను తలపిస్తుంటుంది. ఈ క్రమంలో కృష్ణానగర్ వరద సమస్యపై హైడ్రా ఫోకస్ పెట్టింది. కృష్ణానగర్ వరద సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తానని హావి ఇచ్చారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. కృష్ణానగర్‌లో కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరం చేసింది హైడ్రా. స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్, జీహెచఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌తో కలిసి పనులను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. దాదాపు ఒకటిన్నర కిలోవిటర్ల వరద కాలువను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అధికారులు. నాలాల్లో డీసిల్టింగ్ పనుల్లో జీహెచఎంసీతో కలిసి హైడ్రా భాగస్వామ్యం వహిస్తోంది.



## రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు

గుండాల మే 8 వార్తా వేదిక సూర్య:




తాలు,తరుగు పేరుతో రైతులను బారీ మోసం చేస్తున్న మోత్కూర్ రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గుండాలలో పత్రికా ప్రకటన విడుదల చేసి పాత్రికేయులతో మాట్లాడుతూ మోత్కుర్ లోని ధనలక్ష్మి,పరమేశ్వరి రైస్ మిల్ యాజమాన్యం ప్రభుత్వ యంత్రాంగంతో మిలాఖతయ్యి మధ్య దళారుల ద్వారా రైతుల దాన్యం బారీ యెత్తున దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.రైతులు తమ ధాన్యపు రాసులను కొనుగోలు కేంద్రాలలో పోసి నెల రోజులుగా నిల్వ ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఆరుకాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునేందుకు చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించి నామమాత్రంగా కాంటాలు వేయటం వల్ల రైతులు రోజుల తరబడి ధాన్యపు రాసుల వద్ద పడిగాపులు పడున్నారని పేర్కొన్నారు.మండల వ్యవసాయ అధికారులు మ్యాచర్ ూా గ్రేడ్ గా ధృవీకరించి హమాలీలు కాంటా వేసి ధాన్యం బస్తాలు లారీలలో లోడ్ చేసి రైస్ మిల్లుకు తరలించిన తరువాత రైస్ మిల్లు యజమానులు వెంటనే దిగుమతి చేయకుండా వారం రోజులు లారీ ఆపి బి గ్రేడ్ వేసి తాలు,తరుగు పేరుతో క్వింటాలుకు ఐదు కేజీలు కట్ చేసేందుకు అనుమతిస్తేనే లోడ్ దించుకుంటామని రైతులను ఇబ్బందులకు గురిచేసి మధ్య దళారీలకు ముందుగా డబ్బులు చెల్లించిన తరువాత ఓపియంస్ పై సంతకాలు చేస్తున్నారని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వెంటనే స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణకు ఆదేశించి రైస్ మిల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల రైతులను కూడగట్టి బారీయెత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ట్రాన్సుపోర్టు కాంట్రాక్టర్ కాంటా వేసిన ధాన్యం బస్తాలకు సరిపడా లారీలను కల్లాల వద్దకు పంపాలని డిమాండ్ చేశారు.అకాల వర్షాలు వాతావరణ మార్పులతో దాన్యం తడిసిపోతుందనే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారని,కొనుగోలు కేంద్రాలలో పెద్దఎత్తున నిల్వలు పేరుకుపోవడం,బహిరంగ ప్రదేశాలలో దాన్యం నిల్వ ఉంచడం వల్ల రైతులకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. మద్దత్తు ధర చెల్లించవలసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం,అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిండం రైతులను అన్యాయం చేయడమేనని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో దాన్యం రాసులు,రైస్ మిల్లులను ప్రత్యక్షంగా పరిశీలించి కొనుగోళ్ళు వేగవంతం చేసి,రైతులు నష్టపోకుండా ఆదుకోవాలని కోరారు.

## నల్గొండ పట్టణం లో చిన్నారుల సమగ్ర అభివృద్ధి కి 45 రోజుల ప్రత్యేక సమ్మర్ క్యాంప్

నల్లగొండ బ్యూరో, మే 8 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణంలో చిన్నారుల సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా 45 రోజుల ప్రత్యేక సమ్మర్ క్యాంప్ ప్రారంభం కానుంది. వేసవి సెలవులను సార్థకంగా వినియోగించుకునేలా ఈ క్యాంప్‌ను రూపకల్పన చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంప్‌లో పిల్లలకు చదువు మాత్రమే కాకుండా విలువల బోధన, ఆటలు, ఆలోచన శక్తి పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి.

క్యాంప్‌లో కూచిపూడి, భగవద్గీత పఠనం, స్మార్ట్ మ్యాక్స్ పజిల్స్, బ్రెయిన్ బూస్టింగ్ గేమ్స్, శారీరక దృఢత్వానికి వ్యాయామాలు, మానసిక వికాసానికి ప్రత్యేక సెషన్లు, సంస్కృతిక విలువలు, జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వబడుతుంది. పిల్లల సంపూర్ణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ క్యాంప్‌కు తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సీట్లు పరిమితంగా ఉండటంతో ఆసక్తి గల వారు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు.

ఫీజు వివరాల ప్రకారం ఉదయం సెషన్‌కు రూ.1500, సాయంత్రం సెషన్‌కు రూ.1500గా నిర్ణయించారు.

# నిజాంపేట్‌లో యాంకర్ సుమ కనకాల సందడి

హైదరాబాద్ :వార్తా వేదిక సూర్య: నిజాంపేట్‌లోని విజయ చాంబర్స్ లో వయ్యారీ శారీస్ తన మొదటి స్టోర్‌ను ప్రముఖ టెలివిజన్ యాంకర్ సుమ కనకాలతో కలిసి వ్యవస్థాపకుడు మనీదీప్ ఏచూరి మరియు డా. స్పందన మద్దుల ఘనంగా ప్రారంభించారు. ఈ కొత్త స్టోర్ ద్వారా నగర మహిళలకు తాజా, అందమైన, ట్రెండీ చీరల కలెక్షన్లు అందుబాటులోకి తీసుకువస్తోంది. వ్యవస్థాపకులు మనీదీప్ ఏచూరి, డా. స్పందన మద్దుల స్థాపించిన వయ్యారీ శారీస్, వారి విజయవంతమైన "వారాహి సిల్క్స్ అండ్ సిల్వర్ జ్యువెలరీ" ప్రయాణం నుంచి పుట్టుకొచ్చిన కొత్త ప్రయత్నం. ప్రీమియం విభాగంలో ప్రత్యేక గుర్తింపు సాధించిన తరువాత, మరింత విస్తృతమైన వినియోగదారులకు అందుబాటులో ఉండేలా, స్టైలిష్ మరియు నాణ్యమైన చీరలను సరసమైన ధరల్లో అందించాలనే లక్ష్యంతో ఈ వయ్యారీ బ్రాండ్‌ను ప్రారంభించారు. వయ్యారీ ద్వారా సంప్రదాయ సొగసును రోజువారీ ఫ్యాషన్‌తో మేళవిస్తూ, ప్రతి మహిళకు అందమైన చీరలను చేరువ చేయాలని వారు సంకల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. దక్షిణ భారతదేశంలో 25కి పైగా స్టోర్లను ప్రారంభించే లక్ష్యంతో ఈ బ్రాండ్ వేగంగా విస్తరించేందుకు సిద్ధమవుతోందని. తమ ప్రత్యేకమైన కలెక్షన్లను మరింత మంది వినియోగదారులకు చేరవేయడమే వారి లక్ష్యం అన్నారు.



# 'సిటిజన్' ఫ్లాగ్‌షిప్ స్టోర్ను ప్రారంభించిన ఇండియన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ శ్రీకాంత్




హైదరాబాద్, మే 8 వార్తా వేదిక సూర్య:: సిటిజన్ వాచెస్ ఇండియా సంస్థ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, లేక్‌షోర్ మాల్‌లో ఎల్-37 వద్ద తమ ప్రత్యేక ఫ్లాగ్‌షిప్ స్టోర్ ను ప్రముఖ భారతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్ కిడాంబి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ వాచెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కావాటో ర్యోటా, అలాగే వ్యాపార భాగస్వామి కమల్ వాచ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ టోట్లా పాల్గొన్నారు. వారితో పాటు రవి కుమార్ టోట్లా, రాజేంద్ర టోట్లా, మాధవ్ టోట్లా కమల్ వాచ్ నుంచి, సందీప్ హెగ్డే, లక్ష్మీ కాంతన్ సిటిజన్ నుంచి, సామాజిక వేత్తలు సుధ జైన్, అనిఖ ఖరా, కవిత జైన్, మోడల్‌లు భవ్య చంద్రిక, సోనియా నాయుడు, ప్రాచీ ఠక్కర్, బిందు నూతక్కి హాజరయ్యారు. సిటిజన్ సంస్థ అభివృద్ధి చేసిన విప్లవాత్మక ఈకో-డ్రైవ్ టెక్నాలజీకి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ ప్రారంభోత్సవం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. అదనంగా, ప్రముఖ లెగసీ వాచ్ బ్రాండ్ "బులోవా"ను కూడా ఈ స్టోర్‌లో పరిచయం చేయడం ద్వారా భారత మార్కెట్లో సిటిజన్ ప్రీమియం రిటైల్ ఉనికిని మరింత బలోపేతం చేసింది. కమల్ వాచ్ కంపెనీ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన ఈ కొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్, వినియోగదారులకు అత్యుత్తమ, ప్రత్యేకమైన షాపింగ్ అనుభూతిని అందించేందుకు రూపుదిద్దుకుంది. ఇక్కడ సిటిజన్ యొక్క ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇన్నోవేషన్, ఖచ్చితత్వం, నైపుణ్యాన్ని ప్రతిబింబించే విస్తృత కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయి.



## కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ కళ్యాణ్ , సాయి లకు ఘన సన్మానం

నల్లగొండ బ్యూరో, మే 8 (వార్తా వేదిక సూర్య )

కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ కళ్యాణ్ , సాయి నల్లగొండ కెనరా బ్యాంక్ బ్రాంచ్ 2 నుండి బదిలీ అయి నెల్లూరు కు వెళు
_న్న సందర్భంగా వారిని బ్యాంక్ సిబ్బంది, స్నేహితులు, వ్యాపారులు సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం రాజకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజకుమార్ మాట్లాడుతూ.. కళ్యాణ్ తో పని చేయడం వల్ల ఎన్నో అనుభవాలు నేర్చుకొని ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా వాటిని ఎలా అధిగమించాలో వారిని చూసి నేర్చుకోవడం జరిగింది. ఇంకా వారు అంచలంచలుగా ఎదిగి సిఏండి స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రాజు శేఖర్, క్యాషియర్ అదృష్ట రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ రాజ్యలక్ష్మి, రఫీ, అన్ని మల్ల తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా హారం ఫెస్ట్‌లో మెరిసిన మోడల్స్

### హారం కలెక్షన్స్ ధరించి ఫ్యాషన్ వాక్ చేసిన మోడల్స్

హైదరాబాద్ వార్తా వేదిక సూర్య:: అద్భుతమైన నైపుణ్యం, విశ్వసనీయ వారసత్వం, ప్రత్యేకమైన బ్రైడల్ కలెక్షన్లకు ప్రసిద్ధి చెందిన దేవి పవిత్ర గోల్డ్ ఉ డైమండ్స్, నగరంలో ఇప్పటివరకు ప్రదర్శించని అత్యంత భారీ, ప్రత్యేకమైన హారాల కలెక్షన్‌ను కెపిహెచ్బి, పిఎన్ఆర్ ఎంపైర్ లోని స్టోర్ లో నిర్వహిస్తున వేడుకలో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫెస్ట్ లో ప్రదర్శనకు ఉంచే కలెక్షన్లను మోడల్స్ ధరించి ఫ్యాషన్ వాక్ చేసి ప్రదర్శించారు. ఈ మెగా హారం ఫెస్ట్‌లో 500కు పైగా ప్రీమియం హారాలు ప్రదర్శనలో ఉంచారు. సంప్రదాయ, ఆధునిక, యాంటిక్, టెంపుల్, నక్షి, విక్టోరియన్, బ్రైడల్ డిజైన్లలో విభిన్న శైలులు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్స్ జగదీష్, నాగ ప్రణీత్ మాట్లాడుతూ.. వినియోగదారులకు ఒకే చోట అసాధారణమైన జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని అందించడంతో పాటు, గోల్డ్, డైమండ్ జ్యువెలరీ విభాగంలో తాజా ట్రెండ్స్, అత్యుత్తమ నైపుణ్యాన్ని పరిచయం చేయడమే ఈ ఫెస్ట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.



## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఫిషరీస్ డి డి సుజాత

నల్లగొండ బ్యూరో, మే 8 (వార్తా వేదిక సూర్య )





మత్స్య కార్మికులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ ఫిషరీస్ కమిషనర్ కార్యాలయ డి.డి. సుజాత మత్స్య సొసైటీ సభ్యులకు సూచించారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక రైతువారము పై మత్స్య శాఖ ఏ డి అధ్యక్షతన శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పలు అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ నాగరాజు,ఎఫ్ డి ఓ ఈ మారయ్య,సూపరిండెంట్ శ్రీనివాస్, రవి నాయక్, చర్ల పల్లి మత్స సొసైటీ అధ్యక్షులు నాగయ్య,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం నకిరేకల్ నూతన మహిళా అధ్యక్షులు తవిడబోయిన స్రవంతి ని కార్యదర్శి,డైరెక్టర్లను ఘనంగా సాలువులతో సన్మానించారు.

# నిరుద్యోగుల పాలిట ఆశాదీపం కుంభం ఫౌండేషన్



## జాబ్ మేలకు భారీ స్పందన కుంభం కీర్తి రెడ్డి కృషి అభినందనీయం

భువనగిరి వార్తా వేదిక సూర్య:: కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్ మిలియన్ వన్ బిలియన్ సంస్థ సహకారంతో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో కుంభం పౌండేషన్ చైర్మన్ శ్రీమతి కీర్తి రెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరి నియోజవర్గంలో ఉన్న విద్యార్థులు యువకులు నిరుద్యోగులు కోసం ఈ జాబ్ మేళా నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందని ఈ జాబ్ మేళాలో సుమారు 2000 మంది యువతీ యువకులు పాల్గొని వాళ్లకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకొని సుమారు 20 కంపెనీలతో ఈ నెల 10వ తేదీన నిర్వహించే ఇంటర్వ్యూలలో విద్యార్థుల యువకులు నిరుద్యోగుల కమ్యూనికేషన్ స్కిల్స్ ద్వారా మరియు వాళ్ళ విద్యా అర్హతల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు ఈ ప్రాంతంలో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు సంబంధించిన విద్యార్థుల కోసం యువకుల కోసం నిరుద్యోగుల కోసం ఈ జాబ్ మేళా ఎంతో సువర్ణ అవకాశంగా ఉపయోగపడుతుందని అన్నారు న్యూ డైమెన్షన్స్ హై స్కూల్లో భారీ ఎత్తున నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించడం కోసం వాళ్ళ స్కిల్స్ ను పలు కంపెనీల ముందట విద్యార్హత సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం భారీ ఎత్తున ఏర్పాట్లను చేయడం జాబ్ మేళా కోసం వచ్చిన నిరుద్యోగులు యువకులు విద్యార్థుల తల్లిదండ్రులకు భోజనాలు మంచినీటి వసతి అనేక మౌలిక వసతులు కల్పించడం జరిగింది ఇంత పెద్ద ఎండాకాలం ఉన్నప్పటికీ కూడా నిరుద్యోగ యువకులు విద్యార్థులు ఎంత పెద్ద ఎత్తున భారీగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం నిరుద్యోగ సమస్య తీవ్రత తెలుస్తుందని ప్రభుత్వాలు అన్ని రకాల ఉద్యోగాలు కల్పించలేదు కల్పించడం సాధ్యం కాదు కాబట్టి నిరుద్యోగ పాలిట కుంభం పౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కౌన్సిలర్ లయిక్ అహ్మద్ మదర్ పాషా బబ్లు పడిగేల ప్రదీప్ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాటూరు బాలేశ్వర్ పిట్టల బాలరాజ్ వస్తువుల స్థాయి పుట్ట శివ సందీప్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్‌లో రూ. 597.44 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

మైలర్ దేవ్ పల్లి,మే 08 ( వార్త వేదిక సూర్య ) :



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జి హెచ్ ఎం సి ) పరిధిలోని శంషాబాద్ సర్కిల్–18లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వార్డ్ నెంబర్ 119లోని కొత్త్వాల్‌గూడ సహస్ర శ్రీనివాస ఎన్క్లేవ్‌తో పాటు శంషాబాద్ డివిజన్ గండి గూడ, ఆటో నగర్ ప్రాంతాల్లో రూ. 597.44 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రాంతీయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ, ఎస్సీ కిష్టప్ప, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు ఆర్. గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభ విజయవంతం కావాలని ప్రత్యేక హారతి కార్యక్రమం

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :



భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం శివరాంపల్లి విజయానంద్ గార్డెన్ సమీపంలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక హారతి కార్యక్రమం నిర్వహించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అయిన అనంతరం మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న తొలి భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని, అలాగే ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ-- గోషామహల్ ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, హరికిషన్, సరితా రెడ్డి, కృష్ణవేణి, ఎం. మాధవి తదితర మహిళా నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరాంఘర్ -- మెహిదీపట్నం మార్గంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :



పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పరిధిలోని పిల్లర్ నెం. 243 వద్ద, ఆరాంఘర్ ఎక్స్‌రోడ్ నుంచి మెహిదీపట్నం వైపు వెళ్లే మార్గంలో పిల్లర్ నెం. 243 సమీపంలో శుక్రవారం ఉదయం ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వయస్సు, చిరునామా తదితర వివరాలు ఇంకా తెలియరాలేదని తెలిపారు. మృతుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడా, లేక ఇతర కారణాలున్నాయా అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# తలసేమియా పై పోరాటానికి యువత ముందుకు రావాలి







### - మణికొండలో కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రేరణాత్మక టుక్ రన్

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :

ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండలో కృషి ఫౌండేషన్ చైర్పర్సన్ పట్లోళ్ల రూపా రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన టుక్ రన్ కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని నింపింది. సమాజంలో తలసేమియా వ్యాధిపై అవగాహన పెంపొందించి, రక్తదానంపై యువతను ప్రేరేపించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. భారీ సంఖ్యలో వైద్యులు, యువత, మహిళలు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆరోగ్య సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహమాట్లాడుతూ,తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి రక్తదానం ఒక కొత్త జీవితం ఇస్తుంది. యువత సమాజం కోసం ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ,కృషి ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా ఎన్నో కుటుంబాలకు ధైర్యం నింపుతున్నారు అని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు తలసేమియా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, రక్తదానం ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువతలో సేవా స్ఫూర్తి పెంపొందించేలా నిర్వహించిన ఈ టుక్ రన్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

# కిషన్‌బాగ్‌లో చెత్త కుప్పలు...





### ప్రజల ఆరోగ్యంపై ముప్పు వాయిస్ ఆఫ్ ది పీపుల్' ఆందోళన - జీహెచ్ఎంసీకి ఫిర్యాదు

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :

కిషన్‌బాగ్ పార్క్ సమీపంలోని అసద్ బాబా నగర్ ప్రాంతం చెత్త కుప్పలతో నిండిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారులపై భారీగా చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించి, పారిశుధ్య సమస్యలు రోజురోజుకు మరింత తీవ్రమవుతున్నాయి. ఈ పరిస్థితులపై స్థానిక ప్రజా సంఘం 'వాయిస్ ఆఫ్ ది పీపుల్' ఘాటుగా స్పందించింది. ప్రాంతంలో పెద్ద చెత్త బిన్‌లు లేకపోవడంతో గృహ వ్యర్థాలు, బల్క్ గార్బేజ్ మొత్తం రోడ్లపైనే పడేయబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్క ప్రాంతాలతో పోలిస్తే అసద్ బాబా నగర్‌లో సరైన పారిశుధ్య వసతులు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. ఈ సమస్యను ప్రజల దృష్టికి తీసుకురావడానికి 'వాయిస్ ఆఫ్ ది పీపుల్' డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించడంతో పాటు జీహెచ్ఎంసీ అధికారులకు అధికారిక ఫిర్యాదులు సమర్పించింది. ఫిర్యాదులపై స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు సమస్యను గుర్తించి బహదూర్‌పురా డిప్యూటీ కమిషనర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. అయితే ఇప్పటికీ రోడ్లపై చెత్త తొలగింపు పనులు పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్త కుప్పల కారణంగా దోమలు, ఈగలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని వారు పేర్కొన్నారు. ప్రాంతంలో వెంటనే చెత్త తొలగించి, శాశ్వత పరిష్కారంగా పెద్ద సామర్థ్యం కలిగిన చెత్త బిన్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి అసద్ బాబా నగర్ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు

# పీరంచెరువులో 'జోనల్ కమిషనర్' క్షేత్రస్థాయి తనిఖీ




### అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: శ్రీనివాస్ రెడ్డి ఆదేశం

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ జోనల్ పరిధిలోని పీరంచెరువు ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధికారుల బృందంతో కలిసి ఈ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ సమస్యలు మరియు స్థానిక ఇబ్బందులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 99 డేస్ ప్రోగ్రామ్' లో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

పనుల వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను హెచ్చరించారు. స్థానిక నివాస సముదాయాల్లో ఎదురవుతున్న ప్రధాన సమస్యలను గుర్తించిన ఆయన, అక్కడ అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ మరియు నూతన రోడ్ల నిర్మాణం కోసం వెంటనే సమగ్ర అంచనాలు (ఎస్టిమేట్స్ ) రూపొందిం చాలని ఎస్ఈ, డీఈఈ , ఏఈ లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు మున్సిపల్, ఇంజనీరింగ్ మరియు యూబీడీ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ఎస్ఈ నరేందర్ గౌడ్, డీఈఈ యాదయ్య, యూబీడీ మేనేజర్ వెంకటేష్ ఎస్‌డబ్ల్యూఎం డీఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వివాహ వేడుకలు సందడిగా కొనసాగుతున్న నేపథ్యంలో, పలు వివాహ శుభకార్యాలకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వధూవరులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి భవిష్యత్తు సుఖసంతో షాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, వివాహం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధమని పేర్కొన్నారు. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు పరస్పర అవగాహన, ప్రేమాభిమానాలతో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో కుటుంబ వ్యవస్థ బలోపేతానికి వివాహ బంధం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమాలకు కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కూడా హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురా రోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో కొనసాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్తీక్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. వధూవరుల కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ సిటిజన్ లకు ప్రధాని మోదీ సభ ఆహ్వాన పత్రికలను అందచేసిన మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 08(వార్త వేదిక సూర్య)



సికింద్రాబాద్ నియోజకవర్గం పరేడ్ గ్రౌండ్ లో మే 10వ తేదిన జరగబోయే ప్రధాని మోదీ భారీబాహిరంగా సభకు తరలిరావాలని శుక్రవారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ సీనియర్ సిటిజన్ లకు ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 2029 జరగబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు

## శంషాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :




శంషాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సోదాల్లో అధికారులు పలు కీలక దస్త్రాలను పరిశీలించారు. తహశీల్దార్ రవీందర్ దత్‌కు సంబంధించిన కారును కూడా అధికారులు తనిఖీ చేసినట్లు సమాచారం. భూముల లావాదేవీల్లో అవకతవకలు జరిగాయనే అనుమానంతో ఈ సోదాలు చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దాదాపు నాలుగు గంటలకుపైగా కొనసాగిన ఈ తనిఖీలు సాయంత్రం వరకు కొనసాగాయి. కార్యాలయంలోని పలు రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది.



# వీధి దీపాల సమస్యకు పరిష్కారం

**- గాజుల నరేష్ యాదవ్ కు అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు**

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :
మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో గత పదిహేను రోజులుగా వీధి దీపాలు వెలగక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో కాలనీలో చీకట్లు అలుముకోవడంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గమనించిన స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాజుల నరేష్ యాదవ్ వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే స్పందించి కాలనీలో వెలగని వీధి దీపాలను గుర్తించి మరమ్మత్తు పనులు చేపట్టారు. అనంతరం వీధి దీపాలు పునరుద్ధరించడంతో కాలనీలో మళ్లీ వెలుగులు నిండాయి. ఈ సందర్భంగా గాజుల నరేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. ఆదర్శ కాలనీలో వీధి దీపాల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. సమస్య పరిష్కారంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గాజుల నరేష్ యాదవ్‌కు మరియు స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముదిరాజ్‌లను బీసీ -ఎ లో చేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ప్రస్తుతం ఉన్న బీసీ -డి కేటగిరీ నుంచి బీసీ - ఎ లోకి మార్చాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. ఇటీవల విడుదలైన సీపిక్ - 2026 నివేదికలో ముదిరాజ్ సమాజం సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో తీవ్ర వెనుకబాటుతనంలో ఉన్నట్లు స్పష్టమైందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేసి ముదిరాజ్ సమాజానికి తక్షణ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. అంశాన్ని త్వరితగతిన పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు వెల్లడించారు. ముదిరాజ్ సమాజ అభ్యున్నతి, యువత భవిష్యత్తు, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల పరంగా ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని నాయకులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్ (మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు), మోత రోహిత్ ముదిరాజ్ (ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు), బి. వెంకటేష్ ముదిరాజ్ (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు)తో పాటు పలువురు ముదిరాజ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పర్యటన వేళ రాజేంద్రనగర్‌లో సందడి






**- బాంబే కాలనీలో మహిళా మోర్చా ఘనస్వాగతం**
**- ప్రధాని ఆయురారోగ్యాల కోసం ఆలయంలో మంగళ హారతులు**
**- ముగ్గుల పోటీలతో వేడుకగా 'వెల్‌కమ్ మోదీ'**

మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :
దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రధాని రాకను గౌరవిస్తూ, వారికి ఘనస్వాగతం పలికేందుకు మహిళా మోర్చా ఆధ్వర్యంలో బాంబే కాలనీలో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి నేతృత్వంలో స్థానిక దేవాలయ ప్రాంగణంలో మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్ల పాటు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో దేశం మరిన్ని విజయాలు సాధించాలని కాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళ హారతులు సమర్పించారు.

ప్రధాని స్వాగత కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగురంగుల ముగ్గులతో వాడవాడలా మోదీకి స్వాగతం పలుకుతూ మహిళలు తమ సృజనాత్మకతను చాటారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళా శక్తి ప్రధాని మోదీకి అండగా నిలుస్తోందని, ఈ స్వాగత ఏర్పాట్లు కార్యకర్తల ఉత్సాహానికి నిదర్శనమని ఆయన కొనియాడారు.

ఈ వేడుకలో నాయకులు జయంతి, సరస్వతి, జంగమ్మ, బాలేశ్వరి, సంధ్య



దేవి, సుప్రియ, మౌనిక, భవిత, గంగమ్మ, లాస్య లతా, అంజమ్మ, పద్మావతి, గీత, మంగమ్మ, లక్ష్మి మరియు స్థానిక మహిళా మోర్చా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల 80వ కాలేజీ డే ఘనంగా నిర్వహణ

**మానవత్వం, క్రమశిక్షణ వ్యక్తికి ప్రధానం : జస్టిస్ తిరుమలాదేవి**
**విశ్వవిద్యాలయాలు విజ్ఞాన, పరివర్తన కేంద్రాలు : ఉపకులపతి అల్దాస్ జానయ్య**



మైలర్ దేవ్ పల్లి, మే 08 ( వార్త వేదిక సూర్య ) :
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల 80వ కాలేజీ డే ఉత్సవాలు గురువారం విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమలాదేవి ఈద ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తాను 40 సంవత్సరాల క్రితం ఇదే విశ్వవిద్యాలయంలో కమ్యూనిటీ సైన్స్‌లో బీఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులు పూర్తి చేశానని జస్టిస్ తిరుమలాదేవి తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం తనకు క్రమశిక్షణ, విలువలు, మానవత్వం నేర్పిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ, ఇక్కడ నేర్చుకున్న విలువలే తన జీవితాన్ని ముందుకు నడిపిస్తున్నాయని చెప్పారు.

పౌష్టికాహారం, వంటలు, టెక్స్టైల్స్ వంటి అంశాలు హోమ్ సైన్స్ కోర్సులో భాగంగా తాము అభ్యసించామని, నేటి కాలంలో ఆరోగ్యం, శారీరక సౌష్టవం గురించి ఎక్కువగా చర్చ జరుగుతున్న తరుణంలో ఆ కోర్సుల ప్రాముఖ్యత మరింత పెరిగిందన్నారు. మొబైల్ యుగంలో ప్రపంచం మన చేతిలో ఉన్నప్పటికీ, మానవత్వం మరియు క్రమశిక్షణతో సమాజంలో మంచి మనుషులుగా గుర్తింపు పొందాలని విద్యార్థులకు సూచించారు. విశ్వవిద్యాలయంలో వృద్ధుల కోసం వెల్‌నెస్ సెంటర్ ప్రారంభించడం వంటి అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టినందుకు ఉపకులపతి అల్దాస్ జానయ్యను జస్టిస్ తిరుమలాదేవి అభినందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి అల్దాస్ జానయ్య మాట్లాడుతూ, ఈ విశ్వవిద్యాలయం ముగ్గురు ప్రధాన మంత్రులు, ఒక ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభమైన గొప్ప చరిత్ర కలిగిన విద్యాసంస్థ అని తెలిపారు. అనేక రంగాలకు ఈ విశ్వవిద్యాలయం ఎందరో ప్రముఖులను అందించిందన్నారు. తాను కూడా ఈ విశ్వవిద్యాలయం విద్యార్థినేనని, ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యార్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశానని పేర్కొన్నారు. విద్యార్థుల మేలు కోసమే కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని, వాటి వెనుక ఉన్న ఉద్దేశాన్ని విద్యార్థులు అర్థం చేసుకోవాలని కోరారు. విశ్వవిద్యాలయాలు విజ్ఞాన, పరివర్తన, సంస్కరణ కేంద్రాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కరెంట్ కూడా లేని గ్రామంలో పదో తరగతి వరకు చదువుకుని, పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి చేరుకున్నానని అల్దాస్ జానయ్య తెలిపారు. సాకులు చెప్పడం మానుకుని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే విద్యార్థులు ఏడాదిలోపు తెలుగు నేర్చుకోవాలని, ఎక్కువ భాషలు నేర్చుకోవడం వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి కళాశాల ప్రగతి నివేదికను సమర్పించారు. బీఎస్సీ పూర్తి చేసిన కొందరు విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కాలేజీ మ్యాగజైన్ సీడీని అతిథులు ఆవిష్కరించారు. వివిధ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కె. ఝాన్సీరాణి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సీహెచ్. వేణుగోపాలరెడ్డి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కె.బి. ఈశ్వరి, అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి, విద్యార్థి వ్యవహారాల ఇంచార్జి డాక్టర్ వి. రామ్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకుంటే.. తెలంగాణలో నెత్తిపై రుద్దుకున్నారు.. కేటీఆర్ సెటైర్లు

రాజన్న సిరిసిల్ల ( వార్త వేదిక సూర్య )
దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ దరిద్రాన్ని నెత్తిపై రుద్దుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో నోటిఫికేషన్లు లేవని తెలిపారు.

మేమేం తప్పు చేశామని అరెస్టు చేస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌కు కంటిలో నలుసులా తయారయ్యామని అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలేవి? రైతు డిక్లరేషన్ సంగతి ఏమైందని నిలదీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో కాంగ్రెస్ ఆగమైతుందని అన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బావుసింగ్ భూక్య తండాలో శుక్రవారం జరిగిన జగదాంబ మాత సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో మాదిరిగా వీర్నపల్లిలో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ తెలిపారు. మన ప్రభుత్వం లేకున్నా గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మనకు మళ్లీ మంచిరోజులు తిరిగి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్‌ది దండుపాళ్యం ముఠా అని విమర్శించారు. మేడారం అభివృద్ధి పనుల్లో వాటాల కోసం మంత్రులు కొట్లాడుకున్నారని గుర్తుచేశారు. ఏ ఊరికి వెళ్లినా మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఒక్క ఓటు తప్పునకు ఐదేళ్ల శిక్ష తప్పదని.. ఓపిక పట్టాలని



సూచించారు. ఇవాళ ఏవారం.. రేపు ఏవారం తప్ప బీజేపీ వాళ్లకు ఏమీ తెలియదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ కాదు.. తొండి సంజయ్ అని విమర్శించారు. బండి సంజయ్ ఎక్కడైనా ఒక బడి, ఒక గుడి కట్టించారా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో యాదాద్రిని అద్భుతంగా నిర్మించామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో భూముల విలువ పడిపోయిందని అన్నారు.

# తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

## బెజ్జంకి మార్కెట్ యార్డులో రైతుల అరిగోస

### సిద్దిపేట జిల్లా బెజ్జంకిలో రైతులు, బీఆర్ఎస్ నాయకుల ధర్నా



**బెజ్జంకి, మే 8:** అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకిలోని మార్కెట్‌యార్డు సమీపంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నేడు వరి, మక్కలు, పొద్దుతిరుగుడు తడిసి రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొద్దు తిరుగుడు కొనుగోలుపై స్పష్టత లేక రైతులు మార్కెట్‌యార్డులో అరిగోస పడుతున్నారన్నారు. పంటలు సాగుచేసిన సమయంలో సరిపడా యూరియా, రైతు భరోసా ఇవ్వక అప్పుడు ప్రభు త్వం ఇబ్బంది పెట్టిందన్నారు. పండించిన పంట చేతికి వచ్చిన తర్వాత అమ్ముకునేందుకు మళ్లీ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి పొద్దు తిరుగుడు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సోమవారం మండలంలోని రైతులతో ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీబస్తాలు, లారీలు, తాలు పట్టే మిషన్లు లేవన్నారు.
సరైన వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. రైతులను అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. నాయకులు, రైతులతో ఏఎస్సై ఓదయ్య మాట్లాడి ధర్నా విరమింపజేశారు. సర్పంచ్ శ్రీధర్, నాయకులు లక్ష్మణ్, రాజయ్య, మహే ందర్‌రెడ్డి, రమేశ్, మహేశ్, నరేశ్, శ్రీనివాస్, లక్ష్మణ్, భూ మయ్య, అజయ్, అనిల్, దేవరాజ్, సంజీవరెడ్డి, రవి, జగ న్, రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల్లో జీరో డ్రాపౌట్స్..

## కేసీఆర్ పాలనకు మరోసారి నీతి ఆయోగ్ ప్రశంస..

### వెల్లడించిన హరీశ్‌రావు

**హైదరాబాద్**

కేసీఆర్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ పదేళ్ల పాలనలో విద్యా రంగం అద్భుతమైన ప్రగతి సాధించిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ తేల్చిచెప్పిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందంటూ కాంగ్రెస్, బీజేపీ, కొంతమంది స్వయం ప్రకటిత మేధావులు చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధాలని, సత్యదూరమని ఈ నివేదికతో తేటతెల్లమైందని పేర్కొన్నారు.
నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన స్కూల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఇన్ ఇండియా నివేదిక (2014-15 నుంచి 2024-25) బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి సాక్ష్యంగా నిలిచిందని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో జీరో డ్రాపౌట్స్ నమోదును నీతి ఆయోగ్ ప్రశంసించిందని పేర్కొన్నారు. విద్యార్థుల నమోదు (+జు=) లో ముఖ్యంగా బాలికల విద్యలో తెలంగాణ జాతీయ సగటును మించి రికార్డు సృష్టించిందని చెప్పారు.తెలంగాణ వార్తలు
పదేళ్లలో ప్రభుత్వ బడుల్లో కరెంటు, మరుగుదొడ్లు, తాగునీటి వసతులతో పాటు.. 86 శాతం స్కూళ్లకు కంప్యూటర్లు అందించి దేశంలోనే అగ్రభాగంలో నిలిచిందని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో గురుకులాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణతో విద్యా రంగానికి కేసీఆర్ ఎంత పెద్దపీట వేశారో చెప్పడానికి కేంద్ర ప్రభుత్వమిచ్చిన ఈ గణాంకాలే నిదర్శనమని అన్నారు. రాజకీయాల కోసం కేసీఆర్‌పై, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేసే వారికి నీతి ఆయోగ్ నివేదిక చెంపపెట్టు అని విమర్శించారు.

# నేపాలీ పనిమనుషులతో జాగ్రత్త..

## హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్**



జూబ్లీహిల్స్‌లో విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ హత్య కేసుకు సంబంధించిన కీలక వివరాలను హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. తెల్లవారుజామున రెండు గంటలకు దుండగులు తనూజను హత్య చేసినట్లు తమకు ఫోన్ కాల్ వచ్చిందని తెలిపారు. నేపాలీ గ్యాంగ్ ఈ హత్య చేశారని ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చామని పేర్కొన్నారు. ఆ తర్వాత కొన్ని క్లూస్ లభించాయని.. వాటి ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.
ఈ కేసులో రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరూ లేనప్పుడు పనిమనిషి కల్పన అనే నేపాలీ మహిళ మరికొందరితో కలిసి హత్య చేసిందని సీపీ సజ్జనార్ తెలిపారు. నిందితురాలు ఏడాదిగా అదే ఇంట్లో పనిచేస్తుందని పేర్కొన్నారు. బయటి నుంచి వచ్చిన వారు కల్పన సహాయంతో ఈ హత్య చేశారని చెప్పారు. నిందితులు వెనుక గేటు నుంచి ఇంట్లోకి ప్రవేశించారని తెలిపారు. ఘటన సమయంలో పిల్లలు ఇద్దరూ పై ఫ్లోర్‌లో పడుకున్నారని.. తనూజ గ్రౌండ్‌ఫ్లోర్‌లో పడుకున్నారని వెల్లడించారు. చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి, ఊపిరాడకుండా ఆమెను చంపేశారని తెలిపారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని చెప్పారు. ప్రజలు భయాందోళనలకు గురికావద్దని.. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. నేపాలీ పని మనుషులతో జాగ్రత్తగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో నేరాలకు పాల్పడుతుంటారని తెలిపారు. వాళ్లు ఏడాది, రెండేళ్లుగా పనిచేస్తున్నప్పటికీ వాళ్లపై పక్కా నిఘా ఉంచాలని సూచించారు. బెంగళూరు ముంబై, పుణేలో ఈ నేపాలీ ముఠాలు నేరాలకు పాల్పడుతుంటారని చెప్పారు. నిందితులను పట్టుకోవడానికి అన్నివిధాల ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి



## భారీగా అక్రమ నిర్మాణాలు.. పట్టించుకోని సర్కార్

### చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు

కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. నెలల తరబడి నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమంగా భారీ షెడ్లు నిర్మిస్తున్నా అధికారులు అటు వైపు చూడటం లేదు. దీంతో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.జిన్నారం, మే 8: సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని గడ్డపోతారం, అల్లీనగర్, వావిలాల, ఖాజీపల్లి, మాదారం గ్రామాల్లో భారీగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నెలల తరబడి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు నిర్మాణాలపై నిఘా పెట్టడం లేదు. గడ్డపోతారంలోని 79 సర్వేనంబర్‌లో భారీగా నిర్మాణాలు చేపట్టారు. వీటికి ఎలాంటి అనుమతులు లేవని అధికారులు చెబుతున్నా నిర్మాణాలు మాత్రం ఆపడం లేదు. వావిలాలలో స్థానికంగా ఉన్న మాజీ ప్రజాప్రతినిధి కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.
ఈ విషయం మున్సిపల్ అధికారులకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. మాదారం, ఖాజీపల్లి గ్రామాల్లో భారీగా షెడ్లు నిర్మిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. మున్సిపల్ పరిధిలో ప్రస్తుతం 30 వరకు అక్రమ నిర్మాణాలు, భారీ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఎనిమిది నెలలుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. భారీ షెడ్ల నిర్మాణం జరుగుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుండటంతో అధికారులు సైతం ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని రాకుండా చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై నిఘా పెడుతున్నాంఅక్రమ నిర్మాణాలపై నిఘా పెడుతున్నాం. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న యజమానులకు నోటీసులు ఇస్తున్నాం. అనుమతులు లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటాం.



## మహిళా ఎమ్మెల్యేను హగ్ చేసుకునేందుకు కాంగ్రెస్ నేత యత్నం.. తర్వాత ఏం జరిగిందంటే?

**తిరువనంతపురం:** మహిళా ఎమ్మెల్యేను బహిరంగంగా కౌగిలించుకునేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో ఆమె ఇబ్బందిపడటంతో పాటు ఆయనను తోసి ముందుకు వెళ్లారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. (జప్రవతీఋఅ్రాప్ట్రఅశ్రీఅజూ) కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూడీఎఫ్ తిరిగి అధికారం దక్కించుకున్నది. ఈ నేపథ్యంలో తిరువనంతపురంలోని కేపీసీసీ ప్రధాన కార్యాలయంలో గురువారం పార్టీ సమావేశం జరిగింది.
కాగా, ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన బిందు కృష్ణ, కీలక శాసనసభా పక్ష సమావేశానికి హాజరయ్యేందుకు కేపీసీసీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ప్రాంగణంలోకి ప్రవేశించిన ఆమె చేతులు జోడించి అక్కడున్న నేతలకు నమస్కించారు.
మరోవైపు అక్కడున్న కాంగ్రెస్ సీనియర్ నేత చెరియన్ ఫిలిప్ అందరి ముందు అసభ్యకరంగా ప్రవర్తించారు. బిందు కృష్ణ వద్దకు వచ్చి ఆమెను కౌగిలించుకునేందుకు ఆయన ప్రయత్నించారు. దీంతో ఆమె కాస్త ఇబ్బందికి గురయ్యారు. చెరియన్ ఫిలిప్‌ను పక్కకు తోసి ముందుకు వెళ్లారు.
అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మీడియా సిబ్బంది సమక్షంలో ఈ సంఘటన జరిగింది. దీంతో ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత చెరియన్ ఫిలిప్ తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి.

# దిగజారిన శాంతిభద్రతలు

## రేవంత్‌రెడ్డి పాలనలో అంతా ఆగమాగం

### ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ఫైర్

**చేర్యాల, మే 8:** సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా



దిగజారాయని, హత్యలు, దాడులే ప్రగతిగా మారాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయాలు, ఎమ్మెల్యేలపై రోజురోజుకూ పెరిగిన దాడుల నేపథ్యంలో ఎమ్మెల్యే పల్లా క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. మతం పేరుతో రాజకీయ లబ్ధి కోసం గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి చేశారని, పెట్రోల్, బాంబులతో వచ్చి కౌశిక్‌రెడ్డిని చంపే ప్రయత్నం చేశారన్నారు. ప్రజాప్రతినిధులకు రక్షణ లేకుండా పోయిందని, బండి సంజయ్ రెచ్చగొట్టడంతోనే హింసాత్మక దాడులకు కారణమన్నారు.
కరీంనగర్ జిల్లాలో పోలీసులు పూర్తి స్థాయి లో వైఫల్యం చెందారని, అడ్వకేట్‌పై ఆయుధాలతో దాడి చేసినా కేసు నమోదు చేయలేదన్నారు.క్రిశాంక్‌పై అక్రమ కేసులతో ప్రతిపక్షం గొంతు నొక్కేప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ మార్గదర్శకత్వంలోనే పోరాటం సాగుతుందన్నారు. కేటీఆర్‌పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, వెంటనే మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మతం పేరుతో రెచ్చగొట్టడం తప్పా ప్రజలకు లాభం లేదన్నారు. కేంద్ర మంత్రి హోదాలో రాష్ట్రానికి ఒక్క రూపాయి తీసుకురాలేదన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం డీజీపీకి ఫిర్యాదు చేసిందన్నారు.

# జైలు అధికారిణి, హత్య కేసు ఖైదీ మధ్య ప్రేమ..



## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో మతాంతర వివాహం

**భోపాల్:** జైలు అధికారిణి, హత్య కేసులో జైలు శిక్ష పడిన ఖైదీ మధ్య ప్రేమ సంబంధం ఏర్పడింది. ఆ వ్యక్తి జైలు శిక్ష ముగిసిన తర్వాత విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో వారిద్దరూ మతాంతర వివాహం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చాండ్లా ప్రాంతానికి చెందిన ధర్మేంద్ర సింగ్ 2007లో ఒక కౌన్సిలర్‌ను హత్య చేశాడు. ఈ కేసులో కోర్టు అతడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.
కాగా, సత్నాలోని సెంట్రల్ జైలులో ధర్మేంద్ర సింగ్ జైలు శిక్ష అనుభవించాడు. ఈ సందర్భంగా వారెంట్ సంబంధిత పనుల్లో జైలు అధికారులకు సహాయం చేశాడు. ఈ నేపథ్యంలో వారెంట్ ఇన్‌చార్జ్‌గా పనిచేసిన జైలు అధికారిణి అయిన అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఫిరోజా ఖతూన్, ఖైదీ ధర్మేంద్ర సింగ్ మధ్య స్నేహం ఏర్పడింది. ఆ తర్వాత అది ప్రేమ సంబంధంగా మారింది.
మరోవైపు సుమారు 14 ఏళ్లు జైలు శిక్ష అనుభవించిన ధర్మేంద్ర సింగ్, సత్ప్రవర్తన కారణంగా నాలుగేళ్ల కిందట జైలు నుంచి విడుదలయ్యాడు. దీంతో రిలేషన్‌లో ఉన్న జైలు అధికారిణి ఫిరోజా ఖతూన్, అతడు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించారు. అయితే వీరిద్దరి మతాంతర వివాహాన్ని ఫిరోజా ముస్లిం కుటుంబం వ్యతిరేకించింది.
కాగా, మే 5న ఛతర్‌పూర్ జిల్లాలో ధర్మేంద్ర సింగ్, ఫిరోజా ఖతూన్ హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్నారు. విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్‌బహదూర్ మిశ్రా, ఆయన భార్య కలిసి 'కన్యాదానం' నిర్వహించారు. బజరంగ్ దళ్ సభ్యులతోపాటు సత్నా సెంట్రల్ జైలు అధికారులు, సిబ్బంది, కొందరు ఖైదీలు ఈ వివాహానికి హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



**మోత్కూరు,మే 08( వార్తా వేదిక సూర్య) :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని 9వ,కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని గడి బజార్ కు చెందిన నిలిగొండ రేణుక గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఇంటి చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న కౌన్సిలర్. శ్రీకాంత్ గౌడ్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 5 లక్షలు రూపాయలు శుక్రవారం మంజూరు చేయించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలబడిన ప్రజా ప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. తన వైద్యానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ లకు రేణుక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తిమ్మాపురం నారాయణ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట మే 8 వార్త వేదిక సూర్య** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ యంపిటిసి తిమ్మపురం మహేందర్ రెడ్డి తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ఘనంగా నవీన్ సాత్విక వారి రిసెప్షన్ వేడుకలు

- హాజరై ఆశీర్వదించిన పిర్జాదిగూడ ప్రముఖులు.



**పిర్జాదిగూడ, మే 08 వార్త వేదిక సూర్య :** బాలాజీ ఫంక్షన్ హాల్లో నవీన్ సాత్విక వారి వివాహ రిసెప్షన్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. బంధుమిత్రులు, ఆత్మీయుల సందడి మధ్య ఈ వేడుక ఎంతో ఆనందోత్సాహాలతో సాగింది. వేదికను ఆకర్షణీయంగా అలంకరించగా, అతిథులు ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా నవ దంపతులకు పలువురు ప్రముఖులు హాజరై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వీ ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, గౌడ జన హక్కుల పోరాట సమితి యాదాద్రి జిల్లా అధ్యక్షుడు తీగల రంగన్న గౌడ్, బీపీఎం గ్రీన్ ల్యాండ్ కాలనీ అధ్యక్షుడు నరేష్ గౌడ్, రాష్ట్ర జై గౌడ్ ఉద్యమ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దంతురి శ్రీనివాస్ గౌడ్,సాయి అంకిత్ ,తదితరులు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు.

# మహిళల పక్షపాతి ప్రభుత్వం : కేపీఎల్ఆర్

- మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 ల కు పెంపు
- మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం మే 8 వార్త వేదిక సూర్య** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయి. ఆడపడుచుల ఆర్థిక శక్తి పెంచేందుకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచినట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు.

స్వయం సహాయక సంఘాలకు రూ.10లక్షల వరకు ఇచ్చే వడ్డీ లేని రుణాలను తెలంగాణ ప్రభుత్వమే భరిస్తుందని ఆయన చెప్పారు. దాదాపు వడ్డీకే రూ.2500కోట్లను చెల్లించనుంది.2026-27 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.27వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని స్పష్టం చేశారు.వడ్డీ వ్యాపారుల కోరల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. స్వయం సహాయ బృందాలు చిరు వ్యాపారంతో ఉన్నత స్థితికి రావాలని లక్ష్మారెడ్డి,ఆకాంక్షించారు.

మొత్తం 4.37లక్షల స్వయం సహాయ బృందాల్లో దాదాపు 46 లక్షల 68 వేల మంది సభ్యులు ఉన్నారు.ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆడపడుచులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సోలార్ ప్లాంట్లు, గృహజ్యోతి, ఇందిరా మహిళా శక్తి, కల్యాణలక్ష్మి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# యాదగిరిగుట్టలో ఎస్పీఎఫ్ సిబ్బంది 10 కిలోమీటర్ల పరుగు

- కొండ కింద కళ్యాణ కట్టలో స్వచ్ఛ భారత్. ఆర్ఐ శేషగిరిరావు

**యాదగిరిగుట్ట వార్త వేదిక సూర్య మే 08:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో టీజీ ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లాక్రా ఆదేశాల మేరకు, యాదగిరిగుట్ట ఆలయ భద్రతా విభాగం సిబ్బంది శుక్రవారం తులసి కాటేజ్ నుండి మల్లాపురం వరకు 10 కిలోమీటర్ల పరుగు నిర్వహించారు. అనంతరం కొండ కింద ఉన్న కల్యాణకట్ట వద్ద 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలయ ఈవో భవాని శంకర్, ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ కే. శేషగిరి రావు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించారు. ఈ సేవలో ఎస్సై రవి ఏఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి,రాజయ్య, నాగేశ్వరరావు, సిబ్బంది మోహన్ రెడ్డి, రామ్మోహన్ రావు, గోపి నాయక్,రమేష్,సిద్దులు, పాండు,సూరి నాయక్,మురళి ధర్మేష్,తిరుపతి,సునీల్, యాదగిరి,కృష్ణ,అనిల్,పాల్గొన్నారు.







# అక్రమంగా కొండపైన తిష్ట వేసిన వార్తకసంఘం

- టెండర్లు నిర్వహించకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తా: అన్నల్దాస్ వెంకటేష్





**యాదగిరిగుట్ట,మే 08 వార్త వేదిక సూర్య :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వర్తకుల ఇష్టారాజ్యం నడుస్తుం దని,దేవాదాయ శాఖతో పాటు యాదగిరిగుట్ట దేవస్థానం కూడా వారికి సంపూర్ణంగా సహకరిస్తుందని స్థానిక భక్తుడు అన్నల్దాస్ వెంకటేష్ ఆరోపించారు. యాదగిరిగుట్టలో శు క్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వర్తకుల సొమ్ము ఏం పోయిందని,వర్తకం ముసుగులో వారంతా కోట్లకు పడగలెత్తారని, వర్తకులకు దేవాదాయ శాఖ వత్తాసు పలుకుతోందన్నారు. దేవస్థానానికి గండికొట్టే వర్తకులకు ప్రత్యేకంగా దుకాణ సముదాయాలు నిర్మించి ఇవ్వడమేంటని ప్రశ్నించారు. గతంలో ఒక్కో దుకాణానికి 8/10 ఫీట్లు విస్తీర్ణం దేవస్థానం కేటాయించిందని, కాలక్రమేణా కొండపైన వర్తకులు అదనంగా స్థలాన్ని ఆక్రమిస్తూ స్థలాభావం సృష్టించారని విమర్శించారు. ఆలయ విస్తీర్ణం కంటే ముందు 20 దుకాణాలు ఉండగా ఇప్పటికీ 10 దుకా ణాలకే అద్దె చెల్లిస్తూ సుమారు 30 దుకాణాలు కొనసాగిస్తూ 112 మంది వర్తకులు వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. సంఘం ఆధీన ములోని దుకాణాలకు టెండర్ నిర్వహిస్తే ఏడాదికి సుమారు రూ. 30 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. దేవస్థాన అభివృద్ధికి భూములిచ్చిన రైతులకేమో మొండి చెయ్యి చూపారని ఆరోపించారు. నిరక్షరాసులైన రైతుల భూముల్లోనే దుకాణ సముదాయాలు నిర్మించి రైతులకు కనీసం ఉపాధి చూపక పోవడం దారుణమన్నారు. ఎలాంటి ఆస్తులు కోల్పోని వర్తకులకు అన్ని సదుపా యాలను దేవాదాయ శాఖ ఏర్పరుస్తుం దని, కానీ కొండ కు ఉత్తర దిక్కులోని భూములు కోల్పోయిన రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. గత ప్రభుత్వం రైతుల జీవనోపాధికి ఉపాధి చూపలేక పోయిందన్నారు. కొండపైన దుకాణాల నిర్వాహణకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిషేధం విధించి నప్పటికీ వర్తక సంఘం పేరుతో కొంతమంది పైరవీలతో కొండపైన తిష్ట వేశారని విమర్శించారు. వర్తక సంఘంలోని దుకాణ సముదాయాలకు రెన్యు వల్ పేరుతో టెండర్ నిర్వహించకుండా ప్రతి ఏ టా అడ్డుపడుతు న్నారని ఆరోపించారు. వర్తకులు ఏం ఆస్తులు పోగొట్టుకున్నారని రైతుల నుండి సేకరించిన భూముల్లో దుకాణ సముదాయాలు నిర్మించారని ఆయన నిలదీశారు. దేవస్థానం ఆదాయానికి గండి కొట్టడమే కాక అప్పటి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కొండపైకి చేరుకున్న వర్తకులకు ఇది దేవదాయ శాఖను మోసగించి దేవస్థాన ఆదాయానికి గండి కొట్టడం కాదా అని నిలదీశారు. వర్తక సంఘంలో దుకాణాలకు టెండర్ నిర్వహించాలని, లేనిపక్షంలో స్థానికు డిగా సుప్రీంకోర్టు కూడా ఆశ్రయిస్తానని హెచ్చరించారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- బారాస రాష్ట్ర నేత ధర్మేందర్ రెడ్డి

**మోత్కూరు, మే 08 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో ప్రజా పాలన అంటూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస సాగిస్తున్నారని ఈ పాలనకు భాజపా వంత పాడుతుందని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరులో ఆ పార్టీ నాయకులతో కలిసి విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 07 వరంగల్ రైతు సభలో మాట్లాడిన బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమంగా కేసులు పెట్టారని, దీనికి తోడు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ పై భాజపా నాయకులు దాడి చేయడమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. బారాస ప్రభుత్వం ఉన్న సమయంలో బారాస అధినేత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎన్నో రకాలుగా అసభ్యంగా మాట్లాడారని.. నాడు బారాస తలుచుకుంటే నేటి ముఖ్యమంత్రిపై కేసులు పెడితే బయటికి తిరిగే వారే కాదన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కేటీఆర్ పై డ్రగ్స్ పై పదేపదే చిల్లర మాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ తప్పులను ఖండించిన దానికి తమపై దాడులు చేస్తామంటే ఊరుకోబోమని, తాము ప్రతిదాడులు చేస్తే పరిమాణాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అడ్డగోలుగా మాట్లాడుతూ కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నం చేస్తే బారాస భయపడే పరిస్థితి లేదన్నారు. ప్రజల పక్షాన నిలబడు తున్న తమపై కేసులు పెట్టడం కాదు.. రానున్న ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి వాతలు పెట్టడం ఖాయమని ధర్మేందర్ రెడ్డి హెచ్చరి ంచారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి,బారాస మండల, పట్టణ అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్, జంగ శ్రీను,అడ్డగూడూరు మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, . రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం,జిల్లా డి.వి. ఎం ఎస్.సభ్యులు దాసరి తిరుమలేష్, బిఆర్ఎస్ బీసీ విభాగం మండల అధ్యక్షులు పానుగుల్ల విష్ణుమూర్తి,స్థానిక నాయకులు మర్రి అనిల్ కుమార్, కూరెళ్ల పరమేష్, రాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ పొన్నెబోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 342
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి శనివారం, మే 9, 2026

# గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు ప్రభుత్వం సమ్మతి

**జగ్గారెడ్డి కోరిక మేరకు రూ.42 కోట్ల విడుదలకు ప్రభుత్వం అంగీకారం**

**3000 ఎకరాలకు గంగ కత్వ ద్వారా సాగునీరు**

**దశాబ్దాలుగా ఆధునీకరణ కు నోచుకోని నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ**

**నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారుల తో సెక్రటేరియట్ లో సమావేశమైన జగ్గారెడ్డి**

**గంగ కత్వ ఆధునీకరణ పనులకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో శంఖుస్థాపన**



**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య మే 8:** సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది.నిజాం కాలంలో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయ కట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి రెండు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు రూ.42 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో సెక్ర టేరియట్ లో జగ్గారెడ్డి సమావేశం అయ్యారు. గంగకత్వ కాలువకు చేపట్టబోయే ఆధునీకరణ పనులపై ఈ సమావేశం లో చర్చించారు.

**ఆధునీకరణ పనులు ఇలా..**

గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు.

**సీఎం రేవంత్ రెడ్డి తో శంకుస్థాపన**

సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సంగారెడ్డి కి రానున్న నేపథ్యం లో గంగకత్వ పనులకు సైతం సీఎం తో శంకుస్థాపన చేయించేందుకు జగ్గారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు త్వరత గతిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశం లో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గంగ కత్వ పనులకు శంకుస్థాపన జరుగుతుందని జగ్గారెడ్డి అధికారులకు వివరించారు.

# భారత్ జనగణన -2027పై అవగాహన ర్యాలీ

**ప్రజలందరూ సహకరించాలని అధికారుల విజ్ఞప్తి**



**మహేశ్వరం, మే 8: వార్త వేదిక సూర్య** భారత్ జనగణన--2027 కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మహేశ్వరం మండల కేంద్రంలో గురువారం తహశీల్దార్ చిన్నప్పల నాయుడు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణనకు సంబంధించిన బ్యానర్లతో అధికారులు, స్టాప్ సిబ్బంది ర్యాలీలో పాల్గొని ప్రజలకు వివరాలు తెలియజేశారు.జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో జనాభా లెక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

రెండు దశల్లో జనగణనఅధికారులు తెలిపిన వివరాల ప్రకారం జనగణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశలో గృహాల జాబితా, గృహ సౌకర్యాల వివరాలు నమోదు చేయనుండగా, రెండో దశలో కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉపాధి తదితర అంశాలపై సమాచారం సేకరించనున్నారు.

డిజిటల్ విధానంలో నమోదుఈసారి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ విధానంలో వివరాలు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరిస్తారని వెల్లడించారు.ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం "లెక్కలలో ప్రతి మనిషి -- అభివృద్ధిలో ప్రతి కుటుంబం" అనే నినాదంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ జనగణనలో పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నరేష్, ఎస్సై రాఘవేందర్, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, ఆర్ఐలు రాజిరెడ్డి, స్వర్ణకుమారి, జీపీఓ లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఇబ్బందులు పడుతుంటే వారోత్సవాల పేరుతో పండుగలా.!



**మోత్కూరు, మే 08 ( వార్త వేదిక సూర్య),:** రైతులు అరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవాడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే,వారి సమస్యను పరిష్కరించవల్సిన రాష్ట్ర ప్రభుత్వం "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక " పేరుతో రైతు ఉత్సవాలు నిర్వహిస్తే, రైతులు ప్రజలు ఏలా పాల్గొంటారని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రశ్నించారు. శుక్రవారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఆ పార్టీ నాయకులతో కలసి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు రైతులు కోతలు పూర్తిచేసి దాన్యాన్ని కల్లాలలో కుప్పలుగా నిల్వలు చేసి కొనుగోలు కోసం రైతులు ఆందోళన చెందుతుండగా, మరోవైపు వాతావరణ మార్పులు, అకాల వర్షాలతో రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు నెలరోజుల నుండి కల్లాలలో పడిగాపులు కాస్తున్నారని తాము రోడ్లపై అరిగోస పడుతుంటే ప్రభుత్వం పండుగలు చేసుకోవడం దారుణమన్నారు. .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దాన్యం తేమ,తరుగు పేరుతో రైతులు దోపిడీకి గురికాకుండా మద్దతు ధరకు కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పమండల కమిటీ సభ్యులు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కురిమేటి యాదయ్య, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ రాచకొండ కనకయ్య, బండి రవి, దొండ నాగరాజు,అన్నవరం నారాయణ,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి విగ్రహ ప్రతిష్టకు 20,116/- విరాళం అందజేసిన మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి



**వలిగొండ: మే 8 (వార్తా వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం రోజు శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి (బొడ్రాయి అమ్మవారు) విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని శ్రీశ్రీ శ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది అనంతరం శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు విరాళంగా 20116/-రూపాయలు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో మల్లేపల్లి గ్రామ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులకు వలిగొండ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి విరాళం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి ఉప సర్పంచ్ మల్గ మాధవి వెంకటేశంలు వార్డు మెంబర్లు మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొలేపాక జానకి రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిశే రవి పల్లెర్ల రాజు, రేగు శ్రీనివాస్, మల్లేపల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 10న జరిగే నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**మోత్కూరు, మే 08 ( వార్త వేదిక సూర్య):** దేశంలో సుస్థిర పరిపాలన అందిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 10న సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభకు వస్తున్నారని, ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మోత్కూరు పట్టణ బిజెపి సన్నాహక సమావేశం పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో ఇప్పటికీ 17 రాష్ట్రాలలో బీజేపీ సొంతంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని,ఇటీవల 5 రాష్ట్రాలలో ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలు బిజెపి గెలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టనున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా,చేకూరి మల్లేశం , మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ,ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్,యువ మోర్చా మండల అధ్యక్షులు బద్దం మహేందర్ రెడ్డి,మండల నాయకులు సతీష్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తులకు ఆహ్వానం

**మోత్కూరు, మే 08 (వార్తా వేదిక సూర్య):** ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం అర్హులైన ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని భారత్ గ్యాస్ గోదాం ఇంచార్జి చిప్పలపల్లి యాదగిరి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మోత్కూరు, గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం ) మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులు పదివేల రూపాయల కన్నా ఎక్కువ సంపాదించే వారు ఉండకూడదని తెలిపారు.కుటుంబంలో 50 వేల కంటే ఎక్కువ క్రెడిట్ కలిగి ఉ ండరాదన్నారు. దరఖాస్తుదారులు రేషన్ ,ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటోలు తీసుకొని భారత్ గ్యాస్ కార్యాలయంలో సంప్రదించవచ్చున్నారు.

# దళిత బంధు నిధులను ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారనేది అవాస్తవం



**మోత్కూరు మే 08 ( వార్త వేదిక సూర్య) :** దళిత బంధు నిధులను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అడ్డుకుంటున్నారని బి.ఆర్. ఎస్.నాయకులు తప్పుడు ఆరోపణ చేస్తున్నారని, ఇది ముమ్మాటికీ అవాస్తవమని యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ అన్నారు.శుక్రవారం ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ గత బారాస ప్రభుత్వ హాయంలో మంజూరైన ఈ దళిత బంధు నిధులు బారాస కండువా కప్పుకున్న వారికే తప్పా ,నిరుపేదలకు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. ఈ దళిత బంధు నిధులలో కూడా అప్పటి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ కమీషన్లు లేకుండా ఎంతమందికి ఇచ్చారో స్పష్టత ఇవ్వాలన్నారు. మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన లబ్ధిదారులలో దళిత బంధు కింద మంజూరైన నిధులు 254 మందిలో ఎంతమంది నిరుపేదలు ఉన్నారో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చర్చిద్దాం రా అని బారాస నాయకులకు సవాల్ చేశారు. బడుగు బలహీన వర్గాల చెందిన బహుజన బిడ్డ సామేల్ గురించి మాట్లాడే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేనియెడల బారాస నాయకులకు తగిన బుద్ధి చెప్తామని సురేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు గడ్డం లక్ష్మయ్య,కందుకూరి మురళి, చిప్పలపల్లి స్వామి కందుకూరి నర్సింహ్మా, గడ్డం రమేష్ బుషిపాక సత్తయ్య,జంగ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.




పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**